


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 170 | కర్నూలు | గురువారం జూలై 17 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

**ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం**
**సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ**
**ఇచ్చిపుచుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల**





న్యూఢిల్లీ,జూలై16((శ్రీచక్ర) : తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.




**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ**
**సాస్కి పథకం కింద అదనంగా 10వేల కోట్లు అభ్యర్థన**
**అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు**
**కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు వినతి**



న్యూఢిల్లీ,జూలై16 (శ్రీచక్ర) రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సిఎం చంద్రబాబు కేంద్రమం త్రులను కలుస్తున్నారు. ఈ క్రమం లో ఆర్థికమంత్రినిర్మలా సీతారా మన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు- వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు.


# తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

**కేసులకు భయపడేది లేనేలేదు**
**వడ్డీతో సహా చెల్లించడంఖాయం**
**ఈ ప్రభుత్వం మహా అయితే మూడేళ్లు ఉంటుంది**
**రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితి**
**కావాలనే తన పర్యటనలో రెచ్చగొట్టే చర్యలు**
**చేసిన అప్పులకు చంద్రాబు లెక్కలు చెప్పాలి**
**మీడియా సమావేశంలో మండిపడ్డ జగన్**



అమరావతి,జూలై16(శ్రీచక్ర) తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరఫున పోరాటం ఆగేది లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుందని, ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని తమపై అభాండాలేశారని, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఎవరికీ ఏ స్కీమ్ ఇచ్చింది లేదు అని, మరి ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లాయో తెలియదన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తప్పు తెలుసుకో అని, ఆలోచన మార్చుకో అని వైఎస్ జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ... '18 వేల కోట్లు- ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఏం పెరిగినా ఎవరూ మాట్లాడకూడదు, పెరిగిన బ్రతుకు భారం గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. నాణ్యత లేని పనులు జరిగినా.. ఒక్క రూపాయికే భూములు ఇస్తున్నా ప్రశ్నించకూడదు. మేం మంచి జరిగేలా పీపీఏలు చేసుకున్నా.. ఇవాళ 4.60 రూపాయలకు పీపీఏ చేసుకున్నా అడగకూడదు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదు, ఆగేది లేదు. చంద్రబాబు పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుంది. ఆ తర్వాత అన్నీ చెల్లిస్తాం అని హెచ్చరించారు. ఇండోసోల్ కంపెనీకి గతంలో చేవూరు, రావూరులో ఇచ్చాం. అక్కడ రైతులు సంతోషంగానే భూములు ఇచ్చారు. వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకు ఇవ్వలేదు. అక్కడ వాళ్లకు పొగపెట్టి కరేడు పొమ్మన్నారు.

# కేంద్ర కేబినెట్ భేటీ.. పలు కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ, జులై 16((శ్రీచక్ర) ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే యాక్సియం - 4 మిషన్ విజయం కావడంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష యాత్రకు సురక్షితంగా వెళ్లి వచ్చిన భారతీయ వ్యోమగామి శుక్లాను అభినందించింది. దేశంలో రైతుల అభ్యున్నతి కోసం కేంద్రం ప్రాధాన్యత ఇస్తునట్లు తెలిపింది. భాగంగా ప్రైమ్ మినిస్టర్ దన్ ధ్యాన్ క్రిష్ యోజన కోసం ఏడాదికి రూ. 24 వేల కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే ఈ పథకం కింద 100 జిల్లాల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టనున్నారు. పునరుత్పాదక శక్తిలో పెట్టుబడి పెట్టడంతోపాటు జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) సంస్థను బలోపేతం చేయాలని కూడా నిర్ణయించింది. అలాగే ఎన్టీపీసీ అనుబంధ సంస్థ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపింది. ఎన్టీపీసీ ఈక్విటీ ఇన్ఫ్యూషన్ రూపంలో ఎన్‌జీఈఎల్‌లో ఇప్పటి వరకు రూ. 7,500 పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. ఎన్‌జీఈఎల్‌లో రూ. 20 వేల కోట్ల పెట్టుబడికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది

# రాజకీయాల్లో రాజనాల లాంటి విలన్ జగన్

**పార్టీని బతికించుకునేందుకు డ్రామా కంపెనీ**
**కార్యాలయాన్నిమూసేసి స్టూడియో పెట్టుకుంటే మంచిది**
**పెట్టుబడులు రాకుండా లేఖలు రాసిందెవరో చెప్పాలి**
**రఘురామను చిత్రహింసలు పెట్టింది మరిచారా**
**పోలీస్ అధికారులను జైలు పాలయ్యేలా చేసిందెవరు**
**జగన్ తీరుపై మండిపడ్డ టిడిపినేత నక్కా ఆనంద్ బాబు**




అమరావతి,జూలై16 (శ్రీచక్ర) : జగన్ మోహన్ రెడ్డి మీడియాలో మాట్లాడిన తీరు చూస్తుంటే చూస్తుంటే.. పాత సినిమాల్లో విలన్ రాజనాల క్యారెక్టర్ గుర్తుకు వస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. చేయాల్సిన ఘోరాలన్నీ చేసేసి.. తాపీగా ఉండేలా నటించిన రాజనాలను తలదన్నేలా జగన్ నటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ కార్యాలయాన్ని మూసేసి.. స్టూడియో పెట్టుకుంటే మంచిదంటూ హితవు పలికారు. ఈమేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై నక్కా ఆనందబాబు విరుచుకుపడ్డారు బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సినిమాల్లో చేసిన వాటిని అనుకరిస్తే తప్పేంటి అంటూ జగన్ అనడం ై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో చేసే హత్య, మాన భంగాలు సమాజంలో చేసినా తప్పు లేదంటారా అంటూ టీడీపీ నేత కౌంటర్ ఇచ్చారు. వివేకం కూడా సినిమానే కదా..కోర్టుకు వెళ్లి ఎందుకు ఆపావంటూ జగన్‌కు ఆనందబాబు సూటి ప్రశ్న వేశారు. రఘురామ కృష్ణం రాజును పోలీసులతో హింసించిన విషయం అంటూ మండిపడ్డారు.

# చింతపల్లి వీరభద్రరావు ఆధ్వర్యంలో సూపర్ పాలన ప్రచారం

**అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలపై కరపత్రాలు పంపిణీ**

రామచంద్రపురం జూలై 16 ( శ్రీ చక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాల, పేదల సంక్షేమం పలు పథకాల అమలు, పలు అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేసి సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామస్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. చింతపల్లి వీరభద్రరావు మాట్లాడుతూ ఎన్నికలలో చేసిన సూపర్ సిక్స్ పథకాల వాగ్దానాలను అమలు చేసి ప్రజల మనసులలో వెలుగును నింపిన కూటమి ప్రభుత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చోడిశెట్టి పాండు రంగారావు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల భద్రతకు శక్తి యాప్

### వాట్సప్ సేవల పై అవగాహన మహిళల భద్రత కోసం ... శక్తి యాప్, శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111





కర్నూలు, జూలై 16 (శ్రీచక్ర): మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ల పై పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థినిలకు , మహిళలకు వాటి సేవలను వివరిస్తున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం తెలిపారు. జిల్లాలోని పలు పాఠశాలలు , కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర రద్దీ ప్రదేశాలలో, శక్తి యాప్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీం బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ పని చేస్తుందని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. "శక్తి" వాట్సప్ నెంబర్... 7993485111. మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవడంతో పాటు "శక్తి" వాట్సప్ 7993485111 నెంబర్ ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం సేవ్ చేసుకోవాలన్నారు. మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. డయల్ - 112, 181, 1098, 1930 నెంబర్ల యెక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.

## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

### జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల

కర్నూలు, జూలై 16 (శ్రీచక్ర): వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025?26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసిందని, కావున జిల్లా వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకాన్ని ఉపయోగించుకోవలసిందిగా కర్నూలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.జయమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకు సంబంధించి ప్రీమియం క్రింద రూ. 1250/- http://www.cfms.ap.gov.in/ని వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా తెలిపారు.. Head of Account: 8342-00-120-01-03-001-001, DDO Code: ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా,దరఖాస్తు, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను కలెక్టరేట్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఇఊూ) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్ధేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.


# నగరానికి 'న్యూ లుక్' తేవాలి

**ఆగస్టు ఆఖరు నాటికి పార్కులను తీర్చిదిద్దాలి**
**రహదారులపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు**
**ప్రగతి పనులు పూర్తి చేయడంలో జాప్యం తగదు**
**మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్**



కర్నూలు, జూలై 16 (శ్రీచక్ర): నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది 'న్యూ లుక్' తేవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన కమిషనర్ పి.విశ్వనాథపై ఉన్నతాధికారుల్లో మంచి అభిప్రాయం ఉందని, పనితీరు బాగుంటుందని మంత్రి కితాబిచ్చారు. విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి అయిందని, ఇక మిగిలిన మూడున్నరేళ్ళలో, అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎట్టిపరిస్థితుల్లోనూ కాలయాపన చేయొద్దని స్పష్టం చేశారు. పనులకు భూమిపూజ చేసిన తర్వాత నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని, పనులు పటిష్టంగా ఉండేందుకు ఇంకా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులను చేపట్టకుండా జాప్యం చేస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి జమ్మి చెట్టు వరకు హంద్రీ నది ఒడ్డున నిర్మిస్తున్న రహదారి పనులను వేగవంతం చేయాలని, బండ్ మరింత పటిష్టంగా ఉండేందుకు జలవనరుల శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకుల నాణ్యత సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, ఆగస్టు ఆఖరు నాటికి పార్కుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులపై ఎక్కడా గుంతలు కనబడకుండా ఎప్పటికప్పుడు పూడ్చడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డిసెంబర్ నాటికి 30 వేల మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ హాల్స్‌లలో ఉన్న సచివాలయాను ఖాళీ చేసి, వాటి పైకి తరలించడం లేదా మరోచోటికి మార్చే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారుల విస్తరణ పనులు జాప్యం చేయొద్దని, స్థలం కోల్పోయే బాధితులతో త్వరితగతిన మాట్లాడి నష్టపరిహారం అందించాలని, త్వరగా విస్తరణ పనులను చేపట్టాలని ఆదేశించారు. వెండర్ జోన్లను సైతం ఆలస్యం చేయకుండా త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, మంజూర్ బాష, కార్పొరేటర్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 31 వ తేది లోపు బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, జూలై 16 (శ్రీచక్ర): జూలై 31 వ తేది లోపు బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు, డిస్ట్రిక్ట్ విజన్ ప్లాన్ యూనిట్, నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ సభ్యులతో జీరో పావర్టీ పి4 పాలసీ అమలుపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీరో పావర్టీ పి4 పాలసీ అమలు లో భాగంగా జిల్లాలో 64128 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఈ నెల 15 నుండి 25 వ తేదీ వరకు గ్రామసభలను నిర్వహించడం జరుగుతోందని, గ్రామ సభల్లో ఈ బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పరిశీలన చేసి, అర్హులైన వారితో తుది జాబితాను తయారు చేయాలన్నారు. ఈ నెల 31వ తేదీ నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం అంటే ఆర్థికంగా సాయం చేయడం అని అనుకోకూడదని, చదువు, ఉద్యోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకునేలా సరైన విధంగా మార్గదర్శనం చేసి ఆ కుటుంబాన్ని అభివృద్ధి చేయడం కూడా ఇందులో భాగం అని కలెక్టర్ తెలిపారు. మార్గదర్శులను గుర్తించేందుకు గ్రామ కమిటీలు వేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామానికి ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలన్నారు..కుటుంబ అవసరాలు, వ్యక్తిగత అవసరాలు, గ్రామ అవసరాలు ఏవైనా తోడ్పాటు అందించవచ్చని, అవసరాలను గుర్తించేందుకు నిర్వహించే సర్వేను జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గ్రామాల్లో స్థితిమంతులు గా ఉన్నవారు, బాగా చదువుకున్న వారు, ఉద్యోగులు, వైద్యులు, గ్రామ పెద్దలు తదితరులను మార్గదర్శకులుగా గుర్తించాలన్నారు.. ఇందుకోసం గ్రామానికి ఒక సచివాలయ సిబ్బందినీ ఇంచార్జి గా పెట్టాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ అంశం పై ప్రతి రోజు సమీక్షలు నిర్వహించుకోవాలని, సచివాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించుకుని, ఈ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. అలాగే ఆర్డీఓ లు, తహసిల్దార్ లు కూడా ఈ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు..ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్స్, ఇండస్ట్రీస్, డాక్టర్స్ తదితరులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పేదలకు ఆదుకునే అవకాశం ఉన్న మంచి కార్యక్రమం అని, మానవతా కోణంలో ఆలోచించి అందరూ ఈ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తిచేశారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పి 4 పాలసీ స్టేట్ కన్సల్టెంట్ స్పర్శ్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఇండస్ట్రీస్ జిఎం జవహర్ బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ , డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు, జూలై 16 (శ్రీచక్ర): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్న సందర్భంగా తొలుత ముఖ్యమంత్రి కర్నూలు విమానాశ్రయానికి చేరుకోనున్నందున బుధవారం జిల్లా కలెక్టర్ ఎయిర్పోర్ట్ లో ఏర్పాట్లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎస్పీ కి సూచించారు. ఎయిర్పోర్ట్ లో సేఫ్ రూమ్ ఏర్పాటు చేయాలని, మెడికల్ టీమ్ కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఓర్వకల్లు పీహెచ్సి లో కూడా సేఫ్ రూమ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.. లాంజ్ లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు..ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా రోడ్డు మార్గంలో వెళ్లేందుకు వీలుగా కూడా కాన్వాయ్ లో వాహనాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిటిసిని ఆదేశించారు.... రోడ్డు మార్గంలో ఏవైనా మరమ్మతులు ఉంటే చేయించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డిటిసి శాంత కుమారి, అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, తదితరులు పాల్గొన్నారు..

## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి రైల్వే కోడూరు చైర్మన్ గా ఆర్. పూర్ణ చంద్ర రాజు నియామకం



కోడూరు, జూలై 16 (శ్రీచక్ర): సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రైల్వే కోడూరు నియోజకవర్గం చైర్మన్ గా ఆర్. పూర్ణ చంద్ర రాజును బుధవారం కడప జిల్లా కార్యాలయంలో జాతీయ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులను కాపాడుకోవడం మన అందరి భాద్యత అన్నారు. ఆర్టికల్ 14 ప్రకారం ఎవరూ కూడా కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయ, లింగ వివక్ష చూపకుండా అందరినీ సమానంగా చూడాలన్నారు. ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగా ప్రతి ఒక్కరి జీవన విధానానికి ఆటంకం కలిగించే విధంగా చేయకూడదు అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టానికి రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకోవాలని సూచించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలకు పూర్ణ చంద్ర రాజు నిత్యం అందుబాటులో ఉండి సహకారం అందించాలని సూచించారు. అనంతరం పూర్ణ చంద్ర రాజు మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి నియోజకవర్గం బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారికి తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను నిరంతరం ప్రజా సేవలో ఉంటానని, నిజమైన భాదితులకు తన వంతు సహకారం అందిస్తానని, భారత రాజ్యాంగానికి, చట్టానికి, సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్దాంతాలకు కట్టుబడి విధులు నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.

# కొత్తపాలెం పి ఏ సి ఎస్ చైర్మన్ గా ఉచ్చూరురవీంద్రారెడ్డి నియామకం...,

**ఉచ్చూరు రవీంద్రారెడ్డి కి అభినందనలు తెలిపిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు...,హర్షం వ్యక్తం చేసిన జరుగుమల్లి గ్రామస్థులు..,**



కోట జూలై 16 (శ్రీచక్ర): కోట మండలం జరుగుమల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు ఉచ్చూరు. రవీంద్రారెడ్డికి కొత్తపాలెం ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి పార్టీకి ఉచ్చూరు. రవీంద్రారెడ్డి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆదేశాల మేరకు గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్,కోట మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపాలెం సొసైటీ కు నూతన చైర్మన్గా ఎంపిక చేశారు.ఈ మేరకు సొసైటీ కి చైర్మన్ గా ఎంపిక కావడంతో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు ఉచ్చూరు రవీంద్రారెడ్డి కు అభినందనలు తెలియజేశారు.అనంతరం ఉచ్చురు. రవీంద్రారెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి కొత్తపాలెం సొసైటీ కు చైర్మన్ గా ఎంపిక చేసినందుకు వ్యవసాయ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలను అందిస్తామని అన్నారు. అంతేకాకుండా టీడీపీ పార్టీ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు.

# తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటికి టీడీపీ పార్టీ డోర్ డోర్ ప్రచారం..,

కోట జూలై 16 (శ్రీ చక్ర) : కోట మండలం శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ "డోర్ టు డోర్" ప్రచారంను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు వివరిస్తున్నారు.సుసంపన్నమైన, పారదర్శకమైన పాలన కోసం ప్రతి అడుగూ ప్రజలతో కలిసి గౌరవనీ యులైన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు,ఐటి,విద్యాశాఖ మంత్రివర్యులు యువ దళపతి నారా. లోకేష్ బాబు సుపరిపాలనకు తొలి అడుగు ప్రతి గడపకి మీ ప్రభుత్వము కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకుకోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి సూచన మేరకు రైతులకు,అన్నదాత సుఖీభవ',ఆగస్టు 15 నుండి మహిళలకు "ఉచిత బస్సు ప్రయాణం" త్వరలో ప్రారంభం కానున్నాయని షేక్.జలీల్ అహ్మద్,తదితర అనుచరవర్గం వివరించారు. విద్యాశాఖ మంత్రివర్యులు నారా.లోకేష్ 'తల్లికి వందనం 'సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు' వంటి పథకాల ద్వారా విద్యార్థులకు వసతులు అందజేస్తున్నామని తెలిపారు.అదేవిదంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనం అందించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ సంక్షేమం,అభివృద్ధి ప్రజలకు చేరువేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టకున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు.అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందకపోతే,స్థానిక నాయకులు బాధ్యతగా వ్యవహరించి,సంబంధిత అధికారులతో మాట్లాడి అందరికీ పథకాలు అందేలా చూస్తామని జలీల్ అహ్మద్ హామీ ఇస్తున్నారు.తల్లికి వందనం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దీపం పథకం,యువతకు ఉద్యోగ అవకాశాల్లో 16,347 డీఎస్సీ పోస్టులు నోటిఫికేషన్ ఇచ్చి,నేడు అటవీ శాఖలో 691 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత విజినరి నాయకుడు చంద్రబాబు నాయుడుదే అని కొనియాడారు.గూడూరు ఎమ్మెల్యే పాశిం.సునీల్ కుమార్ అండగా నిలుస్తూ ప్రజల మద్దతుతో అభివృద్ధి మార్గంలో కోట మండలం నాయకులతో ముందుకు తీసుకెళున్నారని గ్రామస్తులు సంతోషంతో హర్షము వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోట మండలం నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సూపర్ ?? సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ప్రతి కుటుంబంలో ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే మరియు ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారం చూపుతామని మండల నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దారా.సురేష్, శంషుద్దీన్,సిద్దపరెడ్డి పోలమ్మ,నౌషద్, తిరుమల శెట్టి.కోటేశ్వరరావు,తల్లం. శ్రీనివాసులు,నంద మోహన్,కిరణ్,వంశీ, మిజూరు మధుబాబు,ఎంబేటి.రూపేష్, పి.నీలేష్,తదితరులు పాల్గొన్నారు.



# చిట్టేడు పి ఏ సి ఎస్ చైర్మన్ గా చాపల శ్రీనివాసులు నియామకం...,

**చాపల.శ్రీనివాసులు కి అభినందనలు తెలిపిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు...,హర్షం వ్యక్తం చేసిన కేశవరం,చిట్టేడు గ్రామస్థులు..,**



కోట జూలై 16 (శ్రీచక్ర): కోట మండ లం కేశవరం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు చాపల శ్రీనివాసులు కి చిట్టేడు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా నియమించడం జరిగింది .ఈ సందర్భంగా టిడిపి పార్టీకి చాపల శ్రీనివాసులు చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ ఆదేశాల మేరకు గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్,కోటమండలటిడిపిపార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చిట్టేడు సొసైటీ కు నూతన చైర్మన్గా ఎంపిక చేశారు. ఈ మేరకు సొసైటీ కి చైర్మన్గాఎంపికకావడంతోస్థానికటిడిపినాయకులు, కార్యకర్తలు,అభిమానులు, స్థానిక ప్రజలుచాపల శ్రీనివాసులు కు అభినందనలు తెలియజేశారు. అనంతరంచాపల శ్రీనివాసులు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి చిట్టేడు సొసైటీ కు చైర్మన్ గా ఎంపిక చేసినందుకు వ్యవసాయ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలను అందిస్తామని అన్నారు. అంతేకాకుండా టీడీపీ పార్టీ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు.

# నూతన శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచండి: టీటీడీ ఈవో జె.శ్యామలరావు



తిరుపతి, జూలై 16(శ్రీచక్ర):తిరుమలలోని అన్నమయ్య భవన్ కు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తుల కోసం మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు.తిరుమలలో జూలై 22వ తేదిన భక్తులకు అందుబాటులోకి రానున్న నూతన శ్రీవాణి కేంద్రాన్ని అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన బుధవారం ఉదయం పరిశీలించారు.ఈ సందర్భంగా కౌంటర్ వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా టీ, కాఫీ, పాలు,తాగునీరు, పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు.శ్రీవాణి టికెట్ల సమాచారాన్ని భక్తులందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ఏఎన్సీ, వాచ్‌వీసీ ఉప విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం తిరుమలలోని ఫుడ్‌డవాటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి అక్కడ చేపడుతున్న పరీక్షల గురించి సిబ్బందితో ఆరా తీశారు. నాణ్యతలో రాజీ లేకుండా ఎప్పటికప్పుడు పగడ్బందీగా ఆహార,తాగునీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ సుబ్రమణ్యం, డిప్యూటీఈవోలు వెంకటయ్య, భాస్కర్, సోమన్నారాయణ,డీఈ చంద్రశేఖర్,హెల్త్ ఆఫీసర్ మధు సూదన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి...,

**కోట మండల వైసీపీ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఆహ్వానం...,**
**పిలుపునిచ్చిన కోట మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి..,**



కోట జూలై 16 (శ్రీ చక్ర) : వైసీపీ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ పేరుతో (చంద్ర బాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ) కార్యక్రమంను నేడు జూలై 17 వ తేది (గురువారం) సాయంత్రం,4 గం టలకు సి ఆర్ రెడ్డి కల్యాణమండపం నందు గూ దూరు నియోజక వర్గ సమన్వయకర్త ,ఎమ్మెల్సీ మేరీగ. మురళీ అధ్యక్షతన వైఎస్ఆర్ సీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిం చబడుతుందని కోట మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి కోట మండల ఎంపీపీ లు,జడ్పీటీసీ లు వైస్ ఎంపీపీ లు,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,వివిధ హోదాల్లో ఉన్న వైసీపీ నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,వైసీపీ కార్యకర్తలు,అభిమానులు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు.

# పంచాయతీ ల అభివృద్ధిపై సమీక్షా సమావేశం



కోట జూలై 16 (శ్రీ చక్ర): కోట మండల పరిషత్ కార్యాలయం నందు గూడూరు డివిజనల్ అభివృద్ధి అధికారిణి (డి ఎల్ డి ఓ) వాణి గ్రామపంచా యతీ కార్యదర్శులతో పంచాయతీల పారిశుధ్యం నీటి సరఫరా,బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ఎంపిక,స్వర్ణ పంచాయితీ పురోగతి సచివాల యలు, పంచాయతీల అభివృద్ధి పనితీరుపై సమీక్షా సమావేశాన్ని స్థానిక ఎంపిడిఓ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో స్వర్ణ పంచాయతీలో భాగంగా కచ్చితంగా ప్రతి ఇంటికి డిమాండ్ ఆన్లైన్ నందు ఎటువంటి తప్పులు లేకుండా అప్లోడ్ చేయాలని మూడు రోజుల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. అనంతరం పారిశుద్ధ్యము,నీటి సరఫరా,ట్యాంక్ క్లీనింగ్ కచ్చితంగా జరగాలని,మురికి కాలువలు శుభ్రం చేయాలని,రాబోయే వర్షాకాలంలో ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వేణు,ఎంపీడీవో దిలీప్ కుమార్,సెక్రటరీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటిలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

**అన్నదాతలకు అండగా నిలుస్తాం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, ఎంపీ హరీష్**






రామచంద్రపురం, జూలై 16(శ్రీ చక్ర) ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు పూర్వ వైభవం తీసుకొచ్చి, అన్నదాతలకు అండగా నిలుస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ద్రాక్షారామం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఎసిఎస్) నూతన పాలక కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో మంత్రి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పి ఎ సి ఎస్ ల పనితీరు దాదాపు మరుగున పడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి బలోపేతం చేస్తున్నామన్నారు. 2024- 25 ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి రూ. 48వేల 402 కోట్లు కేటాయించి రైతుల పక్షాన నిలిచామన్నారు. రైతుల సంక్షేమం, వారి ఆర్థిక పరిపుష్టికి పిఎసిఎస్ లు దోహదపడతాయన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. అతి త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నేరుగా సొమ్ము జమ చేస్తామని అన్నారు. అమలాపురం ఎంపీ హరీష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని పతనం చేశారని విమర్శించారు. పి ఎ సి ఎస్ ల మెరుగైన పనితీరుతో అన్నదాతలకు మేలు జరుగుతుందని ఆకాంక్షించారు. ద్రాక్షారామం పిఎసిఎస్ కు చైర్మన్ గా ఎన్నికైన ముప్పనపల్లి గణేష్ ను, పర్సన్స్ అల్లం రామకృష్ణ, అల్లక మల్లికార్జునరావులను మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ లు ఈసందర్భంగా అభినందనలు తెలియజేశారు. సహకార వ్యవస్థ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వీరు హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన త్రీ మెన్ కమిటీ కార్యవర్గాన్ని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రాయపు రెడ్డి రాజా, చిక్కాల దొరబాబు బ్రదర్స్,పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# భీమా చేసి ప్రయోజనం పొందండి వ్యవసాయ అధికారి అశోక్.



కాజులూరు, జూలై 16(శ్రీచక్ర)రైతంగానికి ప్రయోజనం చేకూర్చే "ప్రధాన మంత్రి ఫసమన్మోహన్ల్ భీమా యోజన" పంటల బీమా త్వరితగతిన చెల్లించి కష్టకాలంలో ప్రయోజనాన్ని పొందవచ్చునని కాజులూరు మండల వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ కాజులూరు రైతాంగం ఖరీఫ్ 2025 పంటకు సంబంధించి భీమా చెల్లించాలని ఆయన కోరారు. బుధవారం కాజులూరు వ్యవసాయ అధికారి కార్యాలయంలో అశోక్ తెలియజేశారు ఈ సంవత్సరం పంటల భీమా పొందేందుకు వరి పంటకు ప్రతి రైతు ఎకరాకు 770 రూపాయలు రైతు సేవ కేంద్రంలో గాని సి ఎస్ సి మీసేవ కేంద్రంలో గానీ చెల్లించాలని, దీని ద్వారా పంట నష్టానికి గురైనప్పుడు భీమ రూపంలో రైతుకు పంట బీమా సొమ్ము చెల్లించడం జరుగుతుందన్నారు. పంట రుణం పొందిన రైతులు సంబంధిత బ్యాంక్ లలో ప్రీమియం చెల్లించవచ్చు నని,పంట రుణం లేని రైతులు రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఆగస్టు 15వ తేదీ లోపు ప్రతి రైతు భీమా చెల్లించి వారి పంటకు భరోసాకల్పించుకోవాలని ఈసందర్భంగా ఎంతో అశోక్ ఈసందర్భంగా పేర్కొన్నారు..

# విద్యా హక్కు చట్టం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం

## కార్పొరేట్ , ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ వేలాది పేద విద్యార్థుల భవిష్యత్తు నాశనం పీ.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో తల్లిదండ్రులుతో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ధర్నా ఏ.ఓ ఝాన్సీ కి వినతి పత్రం అందజేత






రామచంద్రపురం, జూలై 16( శ్రీచక్ర)రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం (ఆర్టిఇ 12(1)(సి)) కింద ప్రభుత్వ ఖర్చుతో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులపై ప్రభుత్వం ఘోరమైన నిర్లక్ష్యం చూపుతోంది. గతంలో వైసిపి ప్రభుత్వం, నేడు కూటమి ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయకపోవడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు అవమానాలను ఎదుర్కొంటున్నారని, రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యార్థులు తల్లిదండ్రులుతో పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం, మండపేట, రాయవరం, గంగవరం, కాజులూరు, కపిలేశ్వరపురం మండలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు లక్షల్లో ఫీజులు బకాయిలుగా ఉండటంతో స్కూళ్లు విద్యార్థులను తరచూ తరగతుల నుంచి బయటకు పంపిస్తున్నారని దీంతో విద్యార్థులు అవమానాలు తట్టుకోలేకపోతున్నారని ధ్వజమెత్తారు.విద్యే తమకు జీవిత సాధనమని ఆశతో ఆర్టీఈ ద్వారా చేరిన పేదల పిల్లలు ఇప్పుడు నిరాశలో మునిగిపోతున్నారుని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రైవేట్ స్కూళ్ల దౌర్జన్యాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వం చేతులు లెత్తేచిందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 97,000 మంది విద్యార్థులు ఈ పథకానికి లోబడి ఉన్నా, ట్యూషన్ ఫీజులు ప్రతి విద్యార్థికి 8 వేల రూపాయలు బకాయిలు విడుదల చేయలేదన్నారు.ఒకే స్కూల్‌లోనే రూ. 6,000 నుంచి రూ. 8,000 వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయంటే, రాష్ట్ర స్థాయిలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని. అ కూటమి ప్రభుత్వం ఆర్టీఈ 12(1)(సి) ద్వారా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందిన ఎస్.సి, ఎస్.టీ, బి. సి, ఒ.సి , మైనారిటీ, వికలాంగులు, అనాథ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని నేరుగా స్కూల్ వారి బ్యాంకు ఖాతాకు ఎనిమిది వేల రూపాయలు జమా చేస్తామని కూటమి ప్రభుత్వం జి. ఓ 9ను గత నెల 12 వతేదీన తెచ్చిందని,తల్లికి వందనం పథకాన్ని ఉచిత సీట్లు పొందిన విద్యార్థులకు హోల్డ్ లో పెట్టిందన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. యాక్టివిటీస్, క్యాపిటేషన్, ఇతర ఫీజులు కట్టాలని లేనిపక్షంలో స్కూల్ కి రావద్దని, ఆటల్లో ఉండరాదని, మధ్యాహ్నం రెండు గంటలు లోపు స్కూల్ నుండి తీసుకుని పోవాలని తల్లి దండ్రులు మీద ఒత్తిడి చేస్తున్నారని. ఆర్టీఈ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు మీద వివక్షత చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీఇ కింద చదువుతున్న విద్యార్థుల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జోక్యం చేసుకుంటున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి. పేద విద్యార్థుల హక్కులను కాలరాసే ప్రభుత్వ వైఖరి తక్షణమే మారాలని డిమాండ్ చేశారు. రామచంద్ర పురం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా తూర్పు గోదావరి జిల్లా నాయకులు పీ.వై ఎల్ వి. భీమా శంకరం, అంబటి కృష్ణ, కె. శివ, వి. నాగరాజు, కె. నవీన్, కె. రవి, కె.సురేష్, ఎం. సూరిబాబు. ఎం. నానాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం



మంత్రాలయం , జూలై 16,(శ్రీచక్ర) : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో బుధవారం గడ్డివాము దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాఘవేంద్రపురం కాలనీకి చెందిన మిడిగిల్ దిన్నె భీయమ్మ కు సంబంధించిన గడ్డివాము గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టినట్లు ఆరోపించారు. దీంతో రూ. 50 వేలు నష్టం వాటిలిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



మంత్రాలయం , జూలై , 16,(శ్రీచక్ర) : మంత్రాలయం , మాధవరం గ్రామంలో ఉన్న విత్తన ఎరువులు దుకాణాలను వ్యవసాయశాఖ ఏడిఏ రమేష్ బాబు విజిలెన్స్ అధికారు (సిఐ) నారాయణప్ప , ఎమ్మిగనూరు వ్యవసాయశాఖ ఏడిఏ మహమ్మద్ ఖాద్రి , మంత్రాలయం వ్యవసాయ అధికారి జీరా గణేష్ ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. మాధవరం గ్రామంలో ఉన్న పాండురంగ ట్రేడర్స్ దుకాణంలో దాదాపు రూ. 8.92 లక్షల విలువచేసే 33 ఎరువులను నిలుపుదల చేశామన్నారు. పై అధికారులు ఆదేశాలు మేరకు 6 ఎరువుల నమూనాలు, 3 పురుగు మందు నమూనాలు వాటి క్వాలిటీ కొరకు పరిశోధన కేంద్రానికి పంపడం జరిగింది అన్నారు. ఈకార్యక్రమంలోదుకాణాలయజమానులు పాల్గొన్నారు.

## గాయపడిన వీఆర్వో కు పరామర్శ



మంత్రాలయం , జూలై 16, (శ్రీచక్ర) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మంత్రాలయం గ్రామ వీఆర్వో భీమన్న గౌడ్ ను మంత్రాలయం టీడీపీ టౌన్ ఇన్చార్జి వరదరాజు , ఎంపిటిసి బోయ వెంకటేష్ , హైస్కూలు చైర్మన్ మద్రి నరసింహులు ఎస్సీ సెల్ అధ్యక్షులు శివకుమార్ ,జంగం వీరభద్ర స్వామి లు చెట్నేహళ్ళి గ్రామానికి వెళ్లి బుధవారం పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లుదేవకుంట స్కూల్ వైస్ చైర్మన్ హనుమప్ప , తదితరులు ఉన్నారు.

## దాతలే మనకు దేవుళ్లు :మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



కర్నూలు, జూలై 16(శ్రీచక్ర): కర్నూల్ లో జరిగిన వాసవి సత్ర సముదాయం సమావేశానికి గౌరవ అధ్యక్షులు టీజీ వెంకటేష్ బుధవారం పాల్గొని సత్ర సముదాయాలుఎలాఉండాలిదాతలేమనకుదేవుళ్ళువారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు అలాగే సామాన్య భక్తులకు దృష్టిలో ఉంచుకొని వసతి ఏర్పాట్లు చేయాలని కోరారు. సంస్థ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెలలోనే తిరుపతిలోనూ విజయవాడలోనూ మా సంస్థకు సంబంధించి అన్న సత్రాలు ప్రారంభమవుతాయని తెలియజేశారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఇల్లూరు లక్ష్మయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో అరుణాచలం, అయోధ్య, మంత్రాలయం, యాదగిరిగుట్టలో మా సంస్థలు ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్నామని తెలియజేశారు. పంగులూరు సీతమ్మ డెవలప్మెంట్ అసోసియేషన్ తరపున తిరుపతిలో రూ. 40 కోట్లు విలువ చేసే స్థలం వాసవి సంస్థకు 30 ఏళ్లకు ఎం ఓ యు రిజిస్టర్ డాక్యుమెంటన్ అందజేయడం జరిగింది. రిస్కీ పంపే అక్కడ కూడా తిరుపతికి వచ్చే యాత్రికులకు వసతి అన్నదానం ఏర్పాటు చేస్తామని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. తదనంతరం సంస్థ సభ్యులందరూ కలిసి టీజీ వెంకటేష్ ని దృశ్యాలతో పుష్పగుచ్ఛంతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించండి..

రామచంద్రపురం, జూలై 16(శ్రీచక్ర) పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రామచంద్రపురం మండలం హాసన్ బాధ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారంపర్యావరణ పరిరక్షణ,స్వచ్ఛ భారత్,స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా రామచంద్రపురం మండలం హాసన్ బాద గ్రామంలో సతీష్ రావు ఆద్వర్యంలో మొక్కలను నాటారు.ప్రతీ ఇంటా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సర్పంచ్ గ్రామస్తులను ఈసందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ వి ఆర్ ఓ నం హరశెట్టి సత్తి బాబు, వార్డ్ సభ్యులు చోడి శెట్టి పాండు రంగా రావు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన సమాజం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## అభివృద్ధి..సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యత కాజులూరులో మంత్రి సుభాష్, ఎంపీ హరీష్‌లు





కాజులూరు, జూలై 16(శ్రీచక్ర) రాష్ట్రంలో మెరుగైన సమాజం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేద ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పదంలో పయనిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ లు పేర్కొన్నారు. అపార అనుభవశాలి, గొప్ప విజనరీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ అభివృద్ధి సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యత నిస్తున్నామని అన్నారు. బుధవారం కాకినాడ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని కాజులూరు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరికి ప్రజలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. నవ్యాంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు, ఒకపక్క ప్రభుత్వ నియామకాలు, మరోపక్క ప్రైవేట్ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి నూతన పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే సుమారు పది లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి తద్వారా ఉద్యోగ ఉపాధి కల్పనకు కృషి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు వింటూ వారి అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హాయంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

## :ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన









కేవీబీపురం,జూలై16(శ్రీచక్ర):కూటమి ప్రభుత్వ హాయంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.కేవీబీ పురం మండలం పెరిందేశం లో బుధవారం కోనేటి ఆదిమూలం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.అనంతరం “సుపరిపాలనకు – తొలి అడుగు” కార్యక్రమం ద్వారా పెరిందేశం పంచాయతీలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.అంతకు ముందు పెరిందేశం లో రూ.5.00 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు,రూ.0.30 లక్షలతో నిర్మించిన నీటి తొట్టె ప్రారంభోత్సవం చేశారు.అనంతరం పేదలకు ఇంటి పట్టాల పంపిణీ,శ్రీ బాలాజీ హాస్పిటల్ రేణిగుంట వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిం చి,శిబిరంలోఎమ్మెల్యేవైద్య పరీక్షలు చేసుకున్నారు.తదుపరిపెరుందేశం ప్రాథమిక పాఠశాలలో పిల్లారి ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమంలోఎమ్మెల్యే పాల్గొన్నారు. మధ్యాహ్నం పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే రుచి చూశారు. చివరగా జాబ్ మేళా పోస్టర్ లను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంల ప్రజాప్రతి నిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత పాలకుల హయాంలో నాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

## ఇందిరా గాంధీ నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్



కర్నూలు, జూలై 16 (శ్రీచక్ర): ఐదేళ్లు అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాన్ని తమ ప్రభుత్వం వచ్చాక గాడిలో పెడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని ఇందిరా గాంధీ నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు. ఇంటింటికి తిరుగుతున్న సమయంలో ప్రజలు పెన్షన్ల సమస్యలను ఎక్కువగా చెబుతున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొర్రీలు పెట్టి పెన్షన్లను కట్ చేశారని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి పనుల వల్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని చెప్పారు. తమ పార్టీ నాయకులమందరం భాగస్వాములై ఇంటింటికి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని వివరిస్తున్నట్లు చెప్పారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

కోట జూలై 16 (శ్రీ చక్ర) కోట మండలంలోని ఉత్తమనెల్లూరు,కర్లపూడి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు రైతులకు పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు కి నివారణ చర్య గా కార్టప్ హైడ్రో క్లోరైడ్ 2గ్రామ్/లీటర్ ( ఒక ఎకరాకు 400గ్రా/200లీటర్ నీటికి),కాండం కుళ్ళు తెగులుకు నివారణ చర్య గా హెక్సకోనజోల్ 2 ఎమ్ల్/ లీటర్ లేదా ప్రోపికోనజోల్ 1ఎమ్ల్/ లీటర్ నీటికి పిచికారి చేసుకోవాల్సిందిగా తెలియచేశారు. అదేవిదంగా వరిలో నల్లి నివారణ కు ప్రొఫెనోఫిస్ లేదా ప్రాపర గైట్ 2 ఎమ్ ఎల్ లీటర్ నీటికి పిచికారి చేయాలనీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినపుడు పంటల బీమా పథకం ఐన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పి ఎమ్ ఎఫ్ బి వై) గురించి రైతులకు అవగాహన కల్పించి వరి పంటలకు ఎకరాకు 168 రూపాయలు ప్రీమియం ఆగష్టు 15వ తేదీ లోపు మీసేవ కేంద్రాల్లో చెల్లించి నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎమ్. సుచేంద్ర ప్రసాద్,వ్యవసాయ విస్తరణ అధికారి డి.సాయి కుమార్,వి ఏ ఏ లు,రైతులు పాల్గొన్నారు.






## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల.. నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా జో రూట్.. బౌలర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా..!



ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఇంగ్లండ్ స్టార్ బ్యాట్స్‌మెన్ జో రూట్ ఐసీసీ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక టాప్ టెన్‌లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉన్నారు. లార్డ్స్ టెస్టులో వీరోచితంగా పోరాటం చేసిన ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 34వ స్థానానికి చేరుకున్నాడు. లార్డ్స్‌లో భారత్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 22 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లిష్ ప్లేయర్ జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో 104, రెండో ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేయడంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 888 పాయింట్లు ఉన్నారు. ఇక మరో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ రెండుస్థానాలు దిగజారి మూడోస్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ సీనియర్ ప్లేయర్ కేన్ విలియమ్స్ రెండోస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇక టీమిండియా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా ఆరు, శ్రీలంక ప్లేయర్ కమిందు మెండిస్ ఏడు, టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఎనిమిది, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొమ్మిదో స్థానాల్లో ఉన్నారు. పంత్ ఒక స్థానం, గిల్ మూడుస్థానాలు దిగజారాడు. ఇక పదో స్థానంలో ఇంగ్లండ్ ప్లేయర్ జేమీ స్మిత్ పదో స్థానంలో నిలిచాడు. అయితే, లార్డ్స్‌లో 72 పరుగులు, 61 నాటౌట్‌గా నిలిచిన జడేజా ఐదు స్థానాలు ఎగబాకి 34వ స్థానానికి చేరుకున్నాడు. ఇదే మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 100, సెకండ్ ఇన్నింగ్స్‌లో 39 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ కూడా ఐదు స్థానాలు ఎగబాకి 35వ స్థానంలో ఉన్నాడు. లార్డ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులకు ఐదు వికెట్లు సాధించి, బ్యాట్స్‌మెన్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలువడంతో రెండుస్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ టీమిండియా మిస్టరీ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఖాతాలో 901 పాయింట్లు ఉన్నాయి. ఇక దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రబాడా రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్ గణనీయంగా ఎగబాకి ఆరు స్థానాలు ఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమంగా ఆరో స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో 62 వికెట్లు 16.53 సగటుతో వికెట్లు తీసిన బోలాండ్.. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమర్స్ జార్జ్ లోహ్మాన్, సిడ్నీ బార్న్స్ మాత్రమే మెరుగైన సగటుతో వికెట్లు పడగొట్టారు. ఇప్పటికే టాప్-10లో ఆస్ట్రేలియా ప్లేయర్లు పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్, నాథన్ లియాన్, మిచెల్ స్టార్క్‌లతో ఐసీసీ ర్యాంకింగ్స్ టాప్ టెన్‌లో చోటు దక్కించుకున్నాడు. 1958లో ఇంగ్లండ్ జట్టు టాప్ 12లో ఆరుగురు బౌలర్లు ఉండగా.. తాజాగా ఐదుగురు ఆస్ట్రేలియా బౌలర్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నారు. ఇక టీమిండియా ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ 58వ స్థానం నుంచి 46వ స్థానానికి చేరుకున్నాడు.

## ఇంగ్లండ్ జట్టుకు షాక్.. రెండు పాయింట్లు కోత.. మ్యాచ్ ఫీజులో 10శాతం జరిమానా..!

ఇంగ్లండ్ జట్టుకు షాక్ తగిలింది. భారత్‌తో లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో విజయం సాధించిన విషయం తెలిసిందే. దాంతో ఐసీసీ ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్‌లో ఒక స్థానం దిగజారి మూడోస్థానానికి చేరుకుంది. లార్డ్స్ టెస్టు మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐసీసీ రెండు పాయింట్లు కోత విధించింది. అలాగే, బెన్ స్టోక్స్ నేతృత్వంలోని జట్టుకు మ్యాచ్ ఫీజులో 10శాతం జరిమానా విధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 22 పాయింట్ల తేడాతో గెలిచిన విషయం తెలిసిందే. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ఇంగ్లండ్‌కు ఈ జరిమానా విధించారు. ఇంగ్లిష్ జట్టు నిర్ణీత సమయంలో రెండు ఓవర్లు తక్కువగా బౌలింగ్ చేసినందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం భారత జట్టు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉన్నది. ఐసీసీ ప్రవర్తనా నియమావళి ప్రకారం.. కనీస ఓవర్ రేటుకు సంబంధించిన సెక్షన్ 2.22 ప్రకారం ఆటగాళ్లు నిర్ణీత సమయానికి కంటే తక్కువ బౌలింగ్ చేస్తే ప్రతి ఓవర్‌కు వారి మ్యాచ్ ఫీజులో 5శాతం జరిమానా విధించినట్లు ఐసీసీ పేర్కొంది. అంతే కాకుండా ఐసీసీ ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్‌లో ప్రతి ఓవర్‌కు ఒక పాయింట్ తగ్గిస్తారు. ఇంగ్లండ్ రెండు ఓవర్లు ఆలస్యంగా బౌలింగ్ చేసినందున ఇంగ్లండ్ జట్టుకు రెండు పాయింట్లు కోత విధించారు. దాంతో పాయింట్లు 24 నుంచి 22కు తగ్గాయి. పాయింట్స్ శాతం 66.67శాతం నుంచి 61.11 శాతానికి తగ్గింది. ఈ పరిణామంతో శ్రీలంక జట్టుకు ఊరట దక్కింది. 66.67 పాయింట్ల శాతంతో ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి రెండోస్థానంలోకి చేరుకుంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో గెలిచిన తర్వాత ఆస్ట్రేలియా వందశాతం పాయింట్లతో చిఅ పట్టికలో అగ్రస్థానంలో ఉంది. అయితే, భారతదేశం 33.33 పాయింట్ల శాతంతో నాలుగో స్థానంలో ఉన్నది. ఇక ఇంగ్లిష్ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ తన తప్పుతో పాటు జరిమానాను అంగీకరించాడని.. దీనిపై అధికారిక విచారణ అవసరం లేదని తెలిపింది. ఆన్-ఫీల్డ్ అంపైర్లు పాల్ రీఫెల్, షరఫుదుల్లా ఇబ్నే షాహిద్, థర్డ్ అంపైర్ అహ్సాన్ రజా, ఫోర్త్ అంపైర్ నాల్గవ అంపైర్ గ్రాహం లాయిడ్ ఈ అభియోగాలు మోపారు.



## రోడ్డు ప్రమాదంలో ఫౌజా సింగ్ మృతి.. ఎన్నారై అరెస్ట్

జలంధర్ : భారత దిగ్గజ అథ్లెట్ ఫౌజా సింగ్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. పంజాబ్‌లోని జలంధర్ సమీపంలోని బియాస్ పింద్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 114 ఏండ్ల ఫౌజా సింగ్ ప్రాణాలు కోల్పోయారు. ఫౌజాసింగ్‌ను ఢీకొట్టిన కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అథ్లెట్ మృతి కారణమైన వ్యక్తిని ఎన్నారైగా పోలీసులు గుర్తించారు. ఎన్నారై అమృత్‌పాల్ సింగ్ ధిల్లాన్(30) నడిపిన ఫార్చ్యూనర్ ఎస్‌యూవీని కూడా స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. జలంధర్‌లోని కర్తార్‌పూర్‌లోని దాసుపూర్ గ్రామానికి చెందిన ధిల్లాన్‌ను మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. భోగ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ధిల్లాన్‌ను విచారిస్తున్నారు. మరికాసేపట్లో అతన్ని కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. అనంతరం రిమాండ్‌కు తరలించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా, గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో ఫౌజాసింగ్ అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. దగ్గరలోని ప్రైవేట్ దవాఖానకు తరలించినా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ప్రపంచంలోనే కురువృద్ధ అథ్లెట్‌గా పేరుగాంచిన ఈ పంజాబ్ పుత్తర్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. వందేండ్ల వయసును ఏమాత్రం లెక్కచేయకుండా యువకులకు సవాలు విసురుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ మారథాన్‌లలో బరిలోకి దిగి సత్తాచాటారు. ఫౌజా సింగ్ మృతి పట్ల పలు ప్రపంచ దేశాలు తమగ్రాఖ్యంతి ప్రకటించాయి. 1911 ఏప్రిల్ 1న జన్మించిన ఫౌజాసింగ్ 89 ఏండ్ల వయసులో అథ్లెటిక్స్ కెరీర్ మొదలుపెట్టారు. 1993లో ఇంగ్లండ్‌కు వెళ్లిన ఈ దిగ్గజ అథ్లెట్.. 'టర్బన్ టోర్నడో' అంటూ అందరి మన్ననలు పొందారు. 2011లో జరిగిన టొరంటో మారథాన్‌లో 100 ఏండ్ల వయసులో 8 గంటల 11 నిమిషాల్లో రేసు పూర్తి చేసి కొత్త రికార్డు నెలకొల్పాడు. ఐదేండ్ల పసిప్రాయం వరకు నడవని ఆయన.. తన 14 ఏండ్ల అథ్లెటిక్స్ కెరీర్‌లో తొమ్మిది మారథాన్ రేసుల్లో పోటీపడటం విశేషం. తన కుటుంబసభ్యుల మరణాల నుంచి తేరుకునేందుకు పరుగును ఎంచుకున్న ఫౌజాసింగ్‌ను 2015లో బ్రిటిష్ ఎంపైర్ మెడల్ వరించింది. 2012లో జరిగిన హాంకాంగ్ మారథాన్.. ఆయన చివరి అంతర్జాతీయ రేసుగా నిలిచింది. పంజాబ్‌లో డ్రగ్స్ నియంత్రణకు అక్కడి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఈ దిగ్గజ అథ్లెట్ కీలకంగా వ్యవహరించారు. కనీసం నడిచే వీలు లేని వయసులో కుర్రాళ్లకు స్ఫూర్తిగా నిలిచిన ఫౌజాసింగ్ అకాల మృతి అందరినీ కలిచివేసింది.



## జడేజాపై విమర్శలు.. ధీటుగా జవాబిచ్చిన పుజారా



లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో భారత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఆఖరి వరకూ ఒంటరి పోరాటం చేసిన విషయం తెలిసిందే. జట్టును గెలిపించేందుకు అతడు సాయశక్తులా పోరాడాడు. కానీ, దురదృష్టం కొద్ది జట్టును గెలిపించుకోలేకపోయాడు. ఈ నేపథ్యంలో జడేజా పోరాట పటిమ చూసి కొందరు అతడిని ప్రశంసిస్తుంటే.. మరికొందరు మాత్రం విమర్శలు చేస్తున్నారు. జడేజా మరి అంత స్లో ఇన్నింగ్స్ ఆడకుండా ఉండాల్సింది అంటూ అనిల్ కుంబ్లే, సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు కామెంట్ చేశారు. కాస్త దూకుడుగా ఆడి ఉంటే ప్రత్యర్థులపై ఒత్తిడి పెరిగేది అని వాళ్లు అభిప్రాయపడ్డారు. ఇలా వచ్చిన విమర్శలకు టీం ఇండియా బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ధీటుగా జవాబిచ్చాడు. జడేజా గొప్పగా బ్యాటింగ్ చేశాడు అని అతను పేర్కొన్నాడు. టెయిల్ ఎండర్లు వికెట్ కాపాడుకొని ఉంటే.. జడేజా నెమ్మదిగా స్కోర్‌ను లక్ష్యానికి చేరువగా తీసుకు వెళ్లేవాడని పుజారా అన్నాడు. "జడేజా వేగంగా ఆడే అవకాశం లేదు.. పిచ్ స్వభావం అలా ఉంది.. అతను గొప్పగా బ్యాటింగ్ చేశాడు. అలాంటి పిచ్‌పై పరుగు రాబట్టడం కష్టమే. అయితే జడేజా స్ట్రైక్‌డైన్ షాట్లు ఆడి ఉంటే బాగుండేది. అది ఒక్కటే లోపమని చెప్పవచ్చు" అని పుజారా అభిప్రాయపడ్డాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో మూడు టెస్టులు జరగగా.. ఇంగ్లండ్ 2-1 తేడాతో ఆధిక్యంలో ఉంది. నాలుగో టెస్ట్ జూలై 23వ తారీఖు నుంచి మాంచెస్టర్‌లో ప్రారంభం కానుంది.

## ఇంగ్లండ్‌కు షాక్.. భారీ జరిమానా విధించిన ఐసిసి

టీం ఇండియాపై లార్డ్స్ టెస్ట్‌లో విజయం సాధించిన ఇంగ్లండ్ జట్టుకు ఐసిసి షాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ స్లో ఓవర్ రేటు పాటించిన నేపథ్యంలో ఆ జట్టుకు ఐసిసి భారీ జరిమానా విధించింది. ఇంగ్లండ్ ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది. అంతేకాక.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లలో రెండు పాయింట్లు కట్ చేసింది. ఎమిరేట్స్ ఐసిసి ఎలైట్ ప్యానెల్ ఆఫ్ ది మ్యాచ్ రెఫరీస్ సభ్యుడు రిచీ రిచర్డ్‌సన్ ఆదేశాల మేరకు ఇంగ్లండ్‌పై తగిన చర్యలు తీసుకున్నారు. సాధారణంగా స్లో ఓవర్ రేట్లలో ఒక ఓవర్‌కి 5 శాతం కోత విధిస్తారు. అయితే ఇంగ్లండ్ రెండు ఓవర్లు వెనుకబడి ఉందని రిచర్డ్‌సన్ పేర్కొన్నారు. స్లో ఓవర్ రేటు అనేది ఐసిసి కోడ్ ఆఫ్ కాండక్ట్‌లోని ఆర్టికల్ 2.22 ఉల్లంఘన కిందకి వస్తుందని ఆయన తెలిపారు. దీంతో పాటు ఆర్టికల్ 16.11.2 ప్రకారం ఒక్కో స్లో ఓవర్ రేటు ఓవర్‌కు ఒక రేటింగ్ పాయింట్ కోత ఉంటుంది. ఈ నేపథ్యంలో కెప్టెన్ బెన్ స్టోక్స్ నేరాన్ని అంగీకరించాడు. దీంతో అధికారిక విచారణ లేకుండా ఈ శిక్ష అమలు అవుతుంది అని రిచర్డ్‌సన్ పేర్కొన్నారు.



## నాలుగో టెస్ట్‌లో టీమిండియా గెలవాలంటే.. ఈ నాలుగు చేయాల్సిందే!

భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీ ఆసక్తికరంగా సాగుతోంది. మూడు టెస్ట్‌లు ముగిసే సరికి ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. లార్డ్స్ వేదికగా ఆద్యంతం ఆసక్తిగా సాగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఆఖరి రోజు చివరి సెషన్ వరకు సాగిన ఈ మ్యాచ్ అభిమానులకు కావాల్సిన అసలు సిసలు మజాను అందించింది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను టీమిండియా చేజేతులా చేజార్చుకుంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి వరకు జడేజా పోరాడినా ఫలితం లేకపోయింది. ఒక్క బ్యాటర్ అతనికి అండగా నిలిచినా భారత్ విజయం సాధించేది. మాంచెస్టర్ వేదికగా జులై 23 నుంచి నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించాలంటే నాలుగు విషయాల్లో మెరుగవ్వాలి. నాలుగో టెస్ట్‌లో టీమిండియా సరైన తుది జట్టుతో బరిలోకి దిగాలి. తొలి రెండు టెస్ట్‌ల్లో చెలరేగిన బ్యాటర్లు.. కాస్త సీమ్, స్వింగ్ ఉన్న వికెట్‌పై తేలిపోయారు. దాంతో 193 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఛేధించలేకపోయింది. ముఖ్యంగా కరుణ్ నాయర్ వైఫల్యం టీమిండియా కొంపముంచింది. అతను మూడు టెస్ట్‌ల్లో 0, 20, 31, 20, 40, 14 పరుగులతో దారుణంగా విఫలమయ్యాడు. నాలుగో టెస్ట్‌కు కరుణ్ నాయర్‌ను తప్పించే అవకాశాలు ఉన్నాయి. అతని స్థానంలో సాయి సుదర్శన్ లేదా అభిమన్యు ఈశ్వరన్ తుది జట్టులోకి రావచ్చు. రిషభ్ పంత్ గాయం కూడా ఆందోళన కలిగిస్తోంది. వర్క్‌లోడ్ నేపథ్యంలో జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇస్తారా? కొనసాగిస్తారా? అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. కుల్దీప్ యాదవ్‌ను తీసుకోవాలనే డిమాండ్ కూడా గత మూడు టెస్ట్‌లుగా గట్టిగా వినిపిస్తోంది. ఏది ఏమైనా పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు టీమిండియా సరైన కాంబినేషన్‌తో బరిలోకి దిగాలి. మూడో టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత బౌలర్లు ఎక్స్‌ట్రాల రూపంలో 63 పరుగులు సమర్పించుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 31, రెండో ఇన్నింగ్స్‌లో 32 పరుగులు ఎక్స్‌ట్రాల రూపంలో ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో భారత్ 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఎక్స్‌ట్రాలను నియంత్రించి ఉంటే భారత్ సునాయసంగా గెలిచేది. నాలుగో టెస్ట్‌లో ఎక్స్‌ట్రాలు ఇవ్వకుండా టీమిండియా కట్టడిగా బౌలింగ్ చేయాలి. ముఖ్యంగా వికెట్ కీపర్ అలర్ట్‌గా ఉండాలి. మూడో టెస్ట్‌లో పంత్ గాయపడటంతో ధ్రువ్ జురెల్ కీపింగ్ చేశాడు. వికెట్ల వెనుకాల అతను తడబడటంతో బైస్ రూపంలో పరుగులు వచ్చాయి. వీటిపై టీమిండియా ఫోకస్ పెట్టాలి. ఇంగ్లండ్ టాపార్డర్, మిడిలార్డర్‌ను పెవిలియన్ చేర్చుతున్న భారత బౌలర్లు.. టెయిలెండర్స్ మాత్రం త్వరగా ఔట్ చేయలేకపోతున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ టెయిలెండర్స్ 8వ వికెట్‌కు 84 పరుగులు జోడించారు. తోకను త్వరగా కట్ చేస్తే టీమిండియా అవకాశాలు మరింత మెరుగవుతాయి. మూడో టెస్ట్ నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ ఆటగాళ్ల కవ్వింపులు ఎక్కువయ్యాయి. చివరి సెషన్‌లో బ్యాటర్లను ఔట్ చేసేందుకు ఇంగ్లండ్ ఆటగాళ్లు నోటికి పనిచెప్పారు. గిల్‌ను కవ్వించారు. ఐదో రోజు ఆటలో నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజాలను రెచ్చగొట్టారు. 'నితీష్‌ను నీ స్థాయి ఏంటో తెలుసా.. ఐపీఎల్‌లో నోరు మెదపేవాడివి కాదు.'అనగా.. జడేజాను 'నువ్వెం కష్టపడ్డా బీసీసీఐ గుర్తించదు.. నీ పోరాటం వృథా'అంటూ నోరుపారేసుకున్నారు. ఈ స్లెడ్జింగ్ చూసి విరాట్ కోహ్లీ ఉంటే బాగుండని అంతా అనుకున్నారు. శుభ్‌మన్ గిల్ కూడా కోహ్లీ తరహాలోనే దూకుడు కనబర్చాలి. మాటకు మాట బదులివ్వాలి.



# కోడిగుడ్డుతో లాభాలే, ఈ సమస్యలు ఉన్న వారు తింటే డేంజర్..!!



కోడిగుడ్డు సంపూర్ణ పౌష్టికాహారం. ఆరోగ్య పరంగా మేలు చేస్తుంది. ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. రోజుకు ఒక గుడ్డును తీసుకోవటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతారు. గుడ్డులో కావాల్సిన ప్రొటీన్స్... మినరల్స్ లభ్యం అవుతాయి. గుడ్డుతో పలు రకాల వంటకాలు చేసుకోవటం ద్వారా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. అయితే , కొన్ని రకాల సమస్యలు ఉన్న వారు మాత్రం కోడిగుడ్డుకు దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మరి.. కోడిగుడ్లు ఎవరు తిన కూడదు... నిపుణులు ఏం చెబుతున్నారు.. కోడిగుడ్డు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం. మధుమేహం ఉన్న వారు కోడిగుడ్డు తినటం పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అయితే, షుగరు వ్యాధి గ్రస్తులు తాము చికిత్స తీసుకుంటున్న వైద్యుడి సూచనల మేరకే తీసుకోవటం మంచింది. ఇక.. చర్మ అలర్జీలు ఉన్నవారు కోడిగుడ్డును తీసుకోకపోవటం ఉత్తమమని చెబుతున్నారు. అలర్జీలు ఉన్న వారందరికీ కోడిగుడ్డు రియాక్షన్ కలిగించక పోవచ్చు. కొందరికి మాత్రం సమస్యలు ఉంటాయి. ఇటువంటి వారు కోడిగుడ్డు తిన్న తరువాత వాంతులు, విరేచనాలు అవడం, చర్మంపై దురదలు వంటి లక్షణాలతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొందరికి కోడిగుడ్లను తిన్న తరువాత కడుపు ఉబ్బరంగా మారుతుంది. సరిగ్గా జీర్ణం అవ్వదు. ఆ తరువాత మలబద్దక సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న వారు కోడిగుడ్లకు దూరంగా ఉండటం మంచింది. ఇక, మూత్ర పిండాల్లో రాళ్ల సమస్య ఉన్న వారికి కోడిగుడ్డు మంచిది కాదని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. కోడిగుడ్లలో ఉండే క్యాల్షియం కారణంగా కిడ్నీ లో స్టోన్స్ కరిగే గుణాన్ని తగ్గిస్తుంది. మరింత పెంచే అవకాశమూ ఉంటుంది. స్టోన్స్ వచ్చి తగ్గిన వారు లేదా ఆ సమస్యతో ఇంకా బాధ పడుతున్న వారు గుడ్లను తినక పోవటం మంచింది. అదే విధంగా అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నవారు కూడా కోడిగుడ్లను తినకూడదు. అధికంగా కొలెస్ట్రాల్ ఉంటే శరీరంలో ఎల్‌డీఎల్ పెరిగి.. రక్త నాళాల సమస్యలతో గుండె పైన ప్రభావం పడుతుంది. వీరు వైద్యుల సూచన మేరకే కోడిగుడ్లు తీసుకోవటం మంచింది. గుండె సమస్యలు, హైబీపీ ఉన్నవారు సైతం వైద్యుల సూచనలతోనే వినియోగించాలి. ఇక, రోగ నిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారు.. టైపా యిడ్ వంటివి వచ్చిన వారు సైతం కోడి గుడ్డు తినే విషయంలో వైద్యుల సూచన తీసుకోవాలి.

# డయాబెటిస్ ఉందా? ఈ దుంప కూరల జోలికి అసలే వెళ్లొద్దు!

డయాబెటిస్.. అత్యంత ప్రమాదకరమైన దీర్ఘకాలిక వ్యాధి. డయాబెటిస్ బాధితులు ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. డయాబెటిస్ ఉన్నవారు ముఖ్యంగా ఆహారంలో కార్బోహైడ్రేట్ లను తీసుకోకుండా చూసుకోవాలి. ముఖ్యంగా షుగర్ బాధితులు దుంప కూరగాయలను తినకుండా ఉంటేనే మంచిదని చెప్తారు. అధిక గ్లైసెమిక్ కలిగి ఉండటం వలన దుంప కూరగాయలను నివారించమని డైటీషియన్స్ సూచిస్తున్నారు. డయాబెటిస్ బారిన పడితే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది కాబట్టి దుంప కూరలను తినకుండా ఉంటేనే మంచిది అనే సూచన. మధుమేహాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి పనికివస్తుందని చెప్పవచ్చు. దుంప కూరగాయలలో ఉన్న సాధారణ కార్బోహైడ్రేట్స్ రక్తంలో చక్కెరను వేగంగా పెంచవచ్చు. ధాన్యాలు మరియు పప్పుదినుసులలో ఉండే కార్బోహైడ్రేట్లు శక్తిని నిదానంగా విడుదల చేయటం వలన ఇది



మధుమేహం వచ్చిన వారికి ఒక మంచి ఎంపికగా చెప్పవచ్చు. దుంప కూరగాయలతో ఈ ముప్పు ముఖ్యంగా దుంప కూరలైన బంగాళాదుంపలు, బీట్ రూట్, క్యారెట్, చిలగడ దుంప వంటి దుంప కూరగాయలలో అధిక పిండి పదార్థం ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ ను బాగా పెంచుతుంది. దుంప కూరగాయలలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి డయాబెటిస్ బాధితులకు అసలే మంచిది కాదు. అంతేకాదు వీటిలో ఉంటె సహజ చెక్కరలు కూడా మన రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ ను పెంచటం కోసం బాగా పని చేస్తాయి. డయాబెటిస్ బాధితులు ఆహారం విషయంలో జాగ్రత్త పోషకాహార నిపుణులు అందుకే దుంప కూరలు డయాబెటిస్ రోగులకు మంచిది కాదని, ఆకుకూరలు మరియు బ్రోకోలీ వంటి వాటిని, డయాబెటిస్ బాధితులు ఎంచుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.సమతుల్య ఆహారం మధుమేహాన్ని నిర్వహించడానికి కీలకంగా చెప్పబడుతుంది. ఇది స్థిరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడే తక్కువ గ్లైసెమిక్ ఆహారాలను కలిగి ఉండాలి. డయాబెటిస్ ఉంటే వీటికి దూరంగా ఉండటం బెస్ట్ కార్బోహైడ్రేట్స్ తీసుకునే పరిమాణాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మెరుగైన మధుమేహ నిర్వహణకు సహాయపడుతుంది అనే చెప్పటం నిర్వివాదాంశం. దుంప ఆహారాలు సులభంగా జీర్ణమై రక్తంలో గ్లూకోజ్ త్వరగా విడుదల అవుతుంది. అందుకే దుంప ఆహారాలకు మధుమేహం బారిన పడిన వారు దూరంగా ఉండటమే మంచిది.


# ఈ ఒక్క పానీయంతో మీకు సూపర్ ఆరోగ్యం!



మన శరీరాన్ని చల్లబరిచి, మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే పానీయాలలో మజ్జిగ ఒకటి. మజ్జిగ ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది. మజ్జిగ మన శరీరంలో నిర్జలీకరణ ని నివారిస్తుంది. ప్రతిరోజు మజ్జిగ తాగడం వల్ల మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. మజ్జిగలో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా మరియు లాక్టిక్ ఆమ్లం జీర్ణక్రియకు ఎంతగానో దోహదం చేస్తాయి. మజ్జిగతో ఆరోగ్య ప్రయోజనాలు మజ్జిగ మన జీవక్రియను పెంచుతాయి. క్రమం తప్పకుండా పేగు కదలికలకు ప్రోత్సాహాన్ని ఇస్తాయి. మజ్జిగ మలబద్ధకాన్ని, కడుపులో తిప్పడం వంటి లక్షణాలను బాగా తగ్గిస్తుంది. మజ్జిగలో క్యాలరీలు మరియు కొవ్వు తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారు మజ్జిగను ఒక మంచి ఎంపికగా చేసుకోవచ్చు. మన బరువును నియంత్రించడానికి కూడా మంచిగా ఎంతో బాగా ఉపయోగపడుతుంది. మజ్జిగతో డీ హైడ్రేషన్ కు చెక్ మజ్జిగలో నీరు మరియు పొటాషియం అంటే ఎలక్ట్రోలైట్ లు ఉండడం వల్ల ఇవి శరీరంలోని నీటి సమతుల్యతను కాపాడటానికి దోహదం చేస్తాయి. ఫలితంగా శరీరం డీహైడ్రేషన్ కాకుండా మజ్జిగ కాపాడుతుంది. మజ్జిగలో రిబోఫ్లేవిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇది ఇందులో ఉండే అమైనో ఆమ్లాలను నియంత్రిస్తుంది. మజ్జిగ రోజంతా మనల్ని చురుగ్గా ఉండేలా చేస్తుంది. మజ్జిగతో కాలేయ ఆరోగ్యం మజ్జిగలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఇది రక్తపోటును నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మజ్జిగ క్యాల్షియం మరియు విటమిన్ డి లకు మంచి మూలం కావడంతో ఎముకలకు మంచి బలాన్ని ఇస్తుంది. మజ్జిగ కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కాలేయం యొక్క మరమ్మతుకు పునరుత్పత్తికి మజ్జిగ సహాయపడుతుంది. మజ్జిగలోని ప్రోబయోటిక్స్ శరీరంలోని హానికరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. మజ్జిగతో పేగు ఆరోగ్యం, చర్మ ఆరోగ్యం మజ్జిగ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కడుపులో మంటను తగ్గించి గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. మజ్జిగ వేడి వాతావరణంలో శరీరాన్ని రిఫ్రెష్ చేయడమే కాకుండా శరీరాన్ని చల్లబరిచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

# లివర్ ను కాపాడుకోండి.. లివర్ ఆరోగ్యం కోసం ఈ పండ్లు తినండి

మన శరీరంలో లివర్ అత్యంత ముఖ్యమైన అవయవం. లివర్ మన శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మన శరీరం నుంచి విషపదార్థాలను తొలగించి శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో లివర్ ది కీలకమైన పాత్ర. అటువంటి లివర్ మన శరీరాన్ని శుభ్రపరిచి, మన కొవ్వులను, చక్కెరలను నియంత్రించి మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంచే సీజనల్ పండ్లు లివర్ ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. అటువంటి లివర్ పనితీరును మెరుగుపరుచుకోవడానికి, లివర్ ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదం చేస్తాయి. ముఖ్యంగా సీజనల్ పండ్లు లివర్ ఫంక్షన్ ను మరింత సమర్థవంతంగా జరిగేలా చేస్తాయి. సీజనల్ పండ్లలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ సమృద్ధిగా ఉండి మన లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. సిట్రస్ పండ్లు ముఖ్యంగా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వాటిలో సిట్రస్ పండ్లు ఒకటి. సిట్రస్ పండ్లు లివర్ కు అద్భుతమైనవి గా పనిచేస్తాయి. వీటిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపించడంలో సహాయపడతాయి. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లు లివర్ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇవి మాత్రమే కాకుండా బెర్రీలు కూడా లివర్ కు ఎంతగానో ఉ



పయోగపడతాయి. బెర్రీలు, యాపిల్స్ బ్లూ బెర్రీలు, క్రాన్ బెర్రీలు యాంటీ ఆక్సిడెంట్ లతో నిండి ఉండి లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇక ద్రాక్ష పండ్లు కూడా లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. యాపిల్స్ లివర్ ఆరోగ్యాన్ని కాపాడతాయి. యాపిల్స్ లో పెక్టిన్ ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను శుభ్రపరచడానికి సహాయపడుతుంది. మన లివర్ ఫంక్షన్ కు మద్దతు నిస్తుంది కివీలు,బొప్పాయి కివి పండ్లు, బొప్పాయి పండ్లు లివర్ యొక్క పనితీరును మరింత మెరుగు పరుస్తాయి. కాలేయం యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. కాలేయ ఆరోగ్యం కోసం ఈ పండ్లను తినడంతో పాటు ఈ పండ్లను స్మూతీలు లేదా జ్యూస్‌లలో కూడా తీసుకోవచ్చు. వాటి పోషక విలువను నిలుపుకోవడానికి వాటిని తాజాగా తినడం చాలా మంచిది. సీజనల్ పండ్లతో లివర్ ఆరోగ్యం మీ ఆహారంలో సీజనల్ పండ్లను చేర్చుకోవడం లివర్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్లలో సమృద్ధిగా ఉన్న తాజా పండ్లను ఎంపిక చేసుకుని తినడం ద్వారా, మీరు మీ శరీరం యొక్క డిటాక్సిఫికేషన్ ప్రక్రియలను మెరుగుపరచవచ్చు. ఫలితంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# మనిషికి ఒక గంట నిద్ర తక్కువైతే దాన్ని కవర్ చేయడానికి ఎన్ని రోజులు పడుతుందో తెలుసా..?


మన జీవితంలో ఒత్తిడి, పనిభారం, వినోదం వంటి అనేక కారణాల వల్ల నిద్ర వేళలు తప్పడం, తగినంత నిద్ర లేకపోవడం సర్వసాధారణం. అయితే, కేవలం ఒక గంట నిద్ర తక్కువైతే కూడా దాని ప్రభావం శరీరంపై పడుతుంది. ఈ ఒక గంట నిద్ర లేమిని పూర్తిగా భర్తీ చేయడానికి కనీసం నాలుగు రోజుల వరకు పట్టవచ్చని కొన్ని అధ్యయనాలు,



నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకు ఇంత సమయం పడుతుంది? నిద్ర అనేది కేవలం అలసటను తీర్చుకోవడం మాత్రమే కాదు. అది మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి వంటి అనేక శారీరక, మానసిక ప్రక్రియలకు అత్యవసరం. మనం నిద్రపోయినప్పుడు, మెదడులో రోజువారీ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, కొత్త సమాచారాన్ని నిక్షిప్తం చేస్తుంది. కేవలం ఒక గంట నిద్ర తగ్గినా, ఈ ప్రక్రియలు సరిగా జరగక, చిన్నపాటి "నిద్ర అప్పు" నోబెల్ ప్రైజ్ కు మద్దతిచ్చిన 24 గంటల్లోనే.. !" ఈ అప్పును తీర్చడానికి మన శరీరం కేవలం ఒక రాత్రి అదనంగా నిద్రపోవడంతో సరిపోదు. మెదడు ,శరీర కణాలు తమ సాధారణ స్థితికి రావడానికి, కోల్పోయిన విశ్రాంతిని తిరిగి పొందడానికి కొన్ని రోజులు పడుతుంది. అందుకే, ఒక రాత్రి నిద్ర తక్కువైతే, మరుసటి రోజు మీరు అలసట, ఏకాగ్రత లోపం, చికాకు వంటి లక్షణాలను అనుభవించవచ్చు. నిద్ర అప్పును ఎలా తగ్గించుకోవాలి? ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకే సమయానికి నిద్రలేవడం చాలా ముఖ్యం. వారాంతాల్లో కూడా ఈ షెడ్యూల్‌ను పాటిస్తే నిద్ర అప్పు పేరుకుపోకుండా ఉంటుంది.పడకగది చీకటిగా, చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూసుకోండి. ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండండి.మధ్యాహ్నం 20 నిమిషాల పవర్ నాప్ తీసుకోవడం అలసటను తగ్గించి, రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. అయితే, ఎక్కువసేపు లేదా సాయంత్రం వేళల్లో కునుకు తీయకుండా చూసుకోండి.సాయంత్రం వేళల్లో కెఫీన్, ఆల్కహాల్ తీసుకోవడం నిద్రకు భంగం కలిగిస్తుంది.ఒక గంట నిద్ర లేమి చిన్న విషయంగా అనిపించినా, దాని ప్రభావం మన ఆరోగ్యంపై, రోజువారీ పనితీరుపై గణనీయంగా ఉంటుంది. అందుకే నిద్రకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం.

# గుండెకు ఆరోగ్యాన్నిచ్చే సీజనల్ ఫ్రూట్స్ ఇవే!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు ఎంతో ముఖ్యమైనవి. మనదేశంలో ప్రతి సీజన్లోనూ సీజన్ కు తగ్గట్టుగా కొన్ని పండ్లు వస్తాయి. ప్రతి ఒక్క సీజనల్ ఫ్రూట్ ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలతో ఉంటాయి. ఈ పండ్లు రుచికరంగా ఉండటమే కాకుండా గుండె ఆరోగ్యానికి కూడా తోడ్పడతాయి. వీటిని క్రమం తప్పకుండా తినడం ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడంలో సహాయపడుతుంది. మామిడి పండు వేసవి కాలంలో వచ్చే మామిడిపండు మంచి పోషకాలతో ఉండే సీజనల్ ఫ్రూట్. మామిడిపండు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మామిడిపండ్లు మార్చి నుండి జూన్ వరకు లభిస్తాయి. మామిడి పండ్లు విటమిన్ ం , అ లతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండె ఆరోగ్యానికి మద్దతునిస్తాయి. మామిడిపండ్లలో గుండెను నష్టం నుండి రక్షించే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ పండు శీతాకాలంలో వచ్చే దానిమ్మ పండ్లు కూడా గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి.దానిమ్మలు సెప్టెంబర్ నుండి ఫిబ్రవరి వరకు లభిస్తాయి. ఇవి పాలీఫినాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఈ సమ్మేళనాలు రక్తపోటును తగ్గించడం తో పాటుగా కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. దానిమ్మలను క్రమం తప్పకుండా తినడం గుండె సంబంధిత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జామ పండు జామ పండు ప్రస్తుతం సంవత్సరం అంతా మనకు లభిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో ఎక్కువగా కాసే జామకాయలలో ఫైబర్ మరియు విటమిన్ అ అధికంగా ఉంటాయి.




# వీరమల్లు సీక్వెల్ షురూ




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరో 10 రోజుల్లో హరి హర వీర మల్లు సినిమాతో థియేటర్లలో సందడి చేయనున్నారు. జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 24న రిలీజ్ కానుంది. దాదాపు మూడేళ్ల తర్వాత పవన్ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతుండడంతో పవర్ స్టార్ ఫ్యాన్స్ ఫుల్ జోష్ లో ఉన్నారు. అయితే ఈ సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ టైటిల్ తో రానున్న తొలి భాగంపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అదే క్రమంలో అభిమానులు రెండో పార్ట్ పై కూడా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే హీరోయిన్ నిధి అగర్వాల్ రెండో భాగంపై ఇటీవలే అప్డేట్ ఇచ్చారు. దీంతో అభిమానుల్లో ఓ క్లారిటీ వచ్చింది. అయితే రెండో భాగం షూటింగ్ కూడా ఇప్పటికే ప్రారంభమైందట. 20 నిమిషాల స్క్రీన్ టైమ్ చిత్రీకరణ పూర్తైందట. అలాగే ఇంకా చాలా భాగం షూట్ చేయాల్సి ఉందని చెప్పారు. దీంతో తొలి పార్ట్ ఫలితం ఎలా ఉన్నా, రెండో భాగం కూడా కచ్చితంగా వస్తుందనన్న నమ్మకం ఫ్యాన్స్ లో కలిగింది. ఇక పలుమార్లు వాయిదా పడినా, ఎట్టకేలకు తొలి భాగం షూటింగ్ పూర్తి చేసిన పవన్, సీక్వెల్ కు ఎన్ని రోజులు డేట్స్ కేటాయిస్తారోనని ఆసక్తి నెలకొంది. చాలా కాలం తర్వాత పవన్ కళ్యాణ్ పూర్తి స్థాయి యాక్షన్ అవతార్ లో కనిపించనుండడం అభిమానులకు ఇది ఫుల్ మీల్స్ సినిమా కానుంది. ఇందులో యాక్షన్ సీన్స్ కు ఫ్యాన్స్ బాగా ఎంజాయ్ చేస్తారని తెలుస్తోంది. అలాగే నెగెటివ్ రోల్ లో బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ కనిపించనున్నారు. క్లైమాక్స్ లో ఆయనతో పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్ ఉంటాయట. ఈ సన్నివేశానికి థియేటర్లు దద్దరిల్లాల్సిందేనట. కాగా, బ్యూటీఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్ యువ రాణి పాత్రలో కనిపించనున్నారు. సీనియర్ నటులు తనికెళ్ళ భరణి, నాజర్, సత్యరాజ్, దిలీప్ తహిల్, తదితరులు ఆయా పాత్రల్లో కనిపించనున్నారు. జ్ఞానశేఖర్, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూసుకున్నారు. కీరవాణి మ్యూజిక్ అందించారు.




# అనీల్- రాజుగారు సినిమాలో హీరో ఆయనా?



యువ సంచలనం అనీల్ రావిపూడితో మరో సినిమా చేస్తానని ఇటీవలే నిర్మాత దిల్ రాజు ప్రకటించిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది ఆ సినిమా మొదలవుతుంది. అయితే ఇందులో హీరో ఎవరు? ఎలాంటి కథతో వస్తారు? కంటెంట్ ఎలా ఉండబోతుంది? ఇలాంటి విషయాలేవి రాజుగారు రివీల్ చేయలేదు. కానీ తాజాగా అందుతోన్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో హీరో కింగ్ నాగార్జున అని తెలిసింది. ఈ చిత్రాన్ని నాగార్జునతో నిర్మించాలని దిల్ రాజు ముందు ఫిక్స్ అయ్యారుట. అనంతరమే ఇదే చిత్రాన్ని అనీల్ రావిపూడితో చేస్తే బాగుంటుందని రాజుగారు మైండ్ లోకి వచ్చిందిట. నాగార్జునతో సినిమా చేయాలని అనీల్ కూడా ఎదురు చూస్తున్నాడు. సీనియర్ హీరోలైనా వెంకటేష్, బాల కృష్ణ ని డైరెక్టర్ చేసాడు అనీల్. ప్రస్తుతం చిరంజీవితో 157వ సినిమాకు అనీల్ పనిచేస్తున్నాడు. అలా ముగ్గురు సీనియర్ కవర్ అయ్యారు. ఇందులో బ్యాలెన్స్ ఉంది నాగార్జున కావడంతో? ఆయన తో కూడా సినిమా చేస్తే సీనియర్లు అందరినీ కవర్ చేసినట్లు ఉంటుందని అనీల్ కూడా భావిస్తున్నాడు. ఈ నేపథ్యంలో రాజుగారు ఐడియాని అనీల్ తో పంచుకుని నాగార్జునతో మమేకం అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అనీల్ కథల విషయంలో నేల విడిచి సాము చేయడు. సింపుల్ స్టోరీనే అందంగా...నవ్వుకునేలా చెప్పడం అనీల్ ప్రత్యేకత. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాలన్నీ అదే జోనర్ లోనివే. నాగార్జున కూడా కామెడీ టైమింగ్ ఉన్న హీరో. ఈ నేపథ్యంలో అనీల్ నాగ్ తో సినిమా తీసినా? అది కామెడీ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అవుతుందని అశించొచ్చు. ప్రస్తుతం అనీల్ చిరంజీవి సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా షూటింగ్ సహా అన్ని పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది సక్రాంతికా కానుకగా రిలీజ్ అవుతుంది. అటుపై దిల్ రాజు ప్రాజెక్ట్ లో అనీల్ బిజీ అయ్యే అవకాశం ఉంటుంది.




# ప్రభాస్-హృతిక్.. యానిమల్ బ్యూటీ రేంజు?



యానిమల్ చిత్రంతో ఓవర్నైట్ స్టార్గా ఆవిర్భవించింది త్రిప్తి దిమ్రి. కేవలం కొన్ని నిమిషాల పాటు కనిపించే పాత్రలో నటించినా తనదైన ప్రభావం చూపడంలో త్రిప్తి పెద్ద సక్సెసైంది. రణబీర్ కపూర్ తో ఘాటైన రొమాన్స్ పండించే గ్లామరస్ బ్యూటీగా యువతరం హృదయాలను దోచుకుంది. ఈ సినిమాతో వచ్చిన హైప్ కారణంగా, ఆ తర్వాత పారితోషికాన్ని అమాంతం పెంచేసిన త్రిప్తి, వరుస చిత్రాలకు సంతకాలు చేసింది. ఇప్పటికిప్పుడు ప్రభాస్, హృతిక్, షాహిద్ కపూర్ లాంటి స్టార్ల సరసన నటించేస్తోంది ఈ బ్యూటీ. ప్రభాస్ సరసన సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' మూవీలో త్రిప్తికి అవకాశం కల్పించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. త్రిప్తికి అంత సీన్ ఉందా? ఆ రేంజ్ హీరోయినా? అంటూ కొందరు విమర్శించారు. దీపిక పదుకొనేతో వ్యవహారం చెడింది గనుకనే వెంటనే ప్రెస్టేజ్ కోసం సందీప్ వంగా త్రిప్తిని లైన్ లోకి తీసుకు వచ్చాడని భావించేవారు లేకపోలేదు. అయితే ఈ ప్రాజెక్ట్ తర్వాత త్రిప్తి హృతిక్ రోషన్ సరసనా నటిస్తోంది అంటూ బాలీవుడ్ మీడియాలు కథనాలు వండి వార్చాయి. ఇది కూడా షాకిచ్చే విషయమే. హృతిక్ 'వార్ 2' చిత్రీకరణను పూర్తి చేసుకుని, తదుపరి క్రిష్ 4 కోసం సిద్ధమవుతున్నాడు. ఇలాంటి సమయంలో త్రిప్తికి అవకాశం అంటే అది కచ్చితంగా క్రిష్ 4లో ఛాన్సివ్వడమేనని భావిస్తున్నారు. కానీ తాజాగా రిలీజైన వీడియో వివరాల ప్రకారం... హృతిక్- త్రిప్తి జంట ఊఖీచీ కోసం జతకట్టారు. హృతిక్ రోషన్ బ్రాండ్ అంబాసిడర్ గా విస్తరించిన సొంత లేబుల్ హెచ్ఆర్ఎక్స్ ఇప్పటికే యువతరంలో గొప్పగా పాపులరైంది. తాజాగా రిలీజ్ చేసిన వీడియో ఒక వాణిజ్య ప్రకటన చిత్రీకరణ కోసం అని అర్థమవుతోంది. హృతిక్ రోషన్ - ఎక్సీడ్ ఎంటర్టైన్మెంట్ సహ యాజమాన్యంలోని ఊఖీచీ, దుస్తులు, పాదరక్షలు, ఉపకరణాలు వంటి ఫిట్నెస్, జీవనశైలి ప్రొడక్ట్స్ ని విక్రయించే ఆన్ లైన్ ప్లాట్ ఫామ్. 2013లో ప్రారంభమైంది. ఈ బ్రాండ్ ఫిట్నెస్ గోల్స్ ని దృష్టిలో ఉంచుకుని రిలీజ్ చేయగా, అది యువతరాన్ని గొప్పగా ఆకర్షిస్తోంది. త్రిప్తి దిమ్రి కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తదుపరి సిద్ధాంత్ చతుర్వేది సరసన నటించిన రొమాంటిక్ డ్రామా ధడక్ 2 విడుదలకు సిద్ధమవుతోంది. షాజియా ఇక్బాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 1న థియేటర్లలోకి రానుంది. షాహిద్ కపూర్ సరసన అర్జున్ ఉస్తారాలోను నటిస్తోంది. విశాల్ భరద్వాజ్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు.




# పెళ్లంటే జీవితకాలపు బాధ్యత

## నటి శృతిహాసన్ ఆసక్తికర విషయాలు వెల్లడి

తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలే నన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది. మా నాన్న, రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**